
# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 8 ఏప్రిల్ 2024 పేజీలు 8


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం

: ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే




వివరాలు 4లో

## పట్టణంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు

– పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్




వివరాలు 8లో

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాటా శ్రీనివాస్ గౌడ్



వివరాలు 5లో

## కోలపల్లి చెక్పోస్టు వద్ద రూ. 1.45 లక్ష స్వాధీనం

పెద్దశంకరంపేట : మేజర్ న్యూస్ : మండలంలోని కోలపల్లి పాతటోల్గా వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్టు వద్ద స్థానిక పోలీసులు ఆదివారం సాయంత్రం రూ.1,45,800 నగదును స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా ఎలాంటి దారాలు లేకుండా నగదు తీసుకెళ్తున్నట్లుగా గుర్తించి వాటిని జప్తు చేసి సంగారెడ్డి గ్రీవెన్స్కు తరలించారు. ఈ తనిఖీల్లో ఎస్సై శంకర్, హెడ్కానిస్టేబుల్ రాచప్ప, కిష్టయ్య, రాజేందర్, రవీందర్ లు ఉన్నారు.



## దుర్గమ్మ తల్లికి వైభవంగా బోనాలు

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని దుర్గమ్మ తల్లి అమ్మవారికి మహిళలు భక్తులు ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు.. పెద్ద శంకరంపేట పట్టణ పురవీధుల గుండా భాజా భజంత్రీలతో మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ( దేవుడి) శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి దుర్గమ్మ తల్లి దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు.. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్.. గ్రామ పెద్దలు మురళి పంతులు .. గంగారెడ్డి.. దస్వంత్ అన్నారం సత్యనారాయణ. నీల కంటి విఠల్.. సాయ గౌడ్.. సీతారామారావు సతీష్ గౌడ్, రవివర్మ .. మల్లేశం. పునయ్య అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## ఇఫ్తార్ విందులో... ఎమ్మెల్యే



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ కల్హేర్ గ్రామంలో మరియు కృష్ణాపుర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కు హాజరైన ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో కల్హేర్ మండల కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం : సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ విస్తృఎత స్థాయి సమావేశము బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు పట్నం రెనీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలో విడుదల చేసిన ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుందని, దీంతో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి ఓటేసి గెలిపించారన్నారు. వారి నమ్మకాలని గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ఐదు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా నిన్న జరిగిన తుక్కుగూడ బహిరంగ సభలో రాహుల్ గాంధీ గారు ఆవిష్కరించిన మేనిఫెస్టోలో నారి న్యాయ్ కూడా ఉందని అంటే మహిళలకు న్యాయం చేయడంలో భాగంగా పేద కుటుంబంలోని మహిళలకు ఏడాదికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, మహిళల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డి ని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న హునర్ మహోత్సవ్ మేళా



హైదరాబాద్, మేజర్ న్యూస్:సికింద్రాబాద్ జింఖానా మైదానంలో గత నెల 28 న ప్రారంభమైన హునర్ మహోత్సవ మేళా సోమవారం తో ముగియనుంది. ఈ మేళా కు నగర ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వాహకులు దీపక్ శుక్ల, రిషి కుమార్ లు తెలిపారు. ఆదివారం జింఖానా మైదానం లోని హునర్ మహోత్సవ మేళా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇదే మైదానంలో గతంలో నిర్వహించిన మేళాకు దాదావు మంచి స్పందన వచ్చిందని ,మంచి వ్యాపారం జరిగినట్లు వారు వివరించారు. గతసారి కంటే ఎక్కువగా వ్యాపారం జరిగిందని, రంజాన్, ఉగాది పర్వదినాలను పురస్కరించుకొని వినియోగదారుల నుంచి మంచి స్పందన వచ్చిందని వారు తెలిపారు. ఇంటిల్లిపాదికి అవసరమైన దుస్తులు, గృఎహపకర వస్తువులు, ఫుడ్ స్టాల్స్ ఒకే వేదికలో ఉండడంతో విజయవంతమైందన్నారు.

# మట్టి పైపుల నిర్మాణ పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకోవాలి

**- పర్యావరణహితం కోసం ప్లాస్టిక్ పైపులను నిషేధించాలి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మట్టి పైపుల పరిశ్రమలను కాపాడాలి**

**- తెలంగాణ ఎస్ డబ్ల్యూ జి పైప్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ నేతల డిమాండ్**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎస్ డబ్ల్యూ జి (డ్రైనేజీ)ల నిర్మాణంలో మట్టి పైవులకు బదులుగా, ప్లాస్టిక్ పైవులను వాడితే పర్యావరణానికి హానితోపాటు ... వందల ఏళ్లుగా జీవనోపాధిగా నిలుస్తున్న పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉందని తెలంగాణ ఎస్ డబ్ల్యూ జి పైప్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో అసోసియేషన్ నేతలు బ్రిజ్ మోహన్, భూమయ్య గుప్తా ,వినోద్ రెడ్డి, మధుసూదన్ ,భాస్కర్ గుప్తలతో కలిసి అధ్యక్షులు పి. వర్రపసాదరావు మాట్లాడారు.. సీవరేజ్ లైన్ల నిర్మాణంలో ప్లాస్టిక్ పైవులను వాడితే మట్టి పైవులు తయారు చేస్తున్న దాదావు 36 పరిశ్రమలు మూతపడే అవకాశం ఉందని అన్నారు. పర్యావరణానికి 100% అనుకూలమైన ఎస్ డబ్ల్యూ జి పైవులను ప్రభుత్వం వాడి, తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటి నిర్మాణంలో ప్లాస్టిక్ పైవులను వాడితే మలమూత్రాలలో ఉన్న ఆమ్ల, క్షార, ఆల్కలైన్ రసాయనాలు పైవులను తినేయడం , ఎలుకలు పందికొక్కులు మరియు చెదలు ప్లాస్టిక్ ను సులువుగా నాశనం చేస్తాయని వెల్లడించారు. కానీ ఎస్ డబ్ల్యూ సి పైవులు 65% సిలికా మరియు 25% అల్యూమినియం కలిగిన తెల్ల మట్టి, బొగ్గుతో తయారు చేయబడతాయని, వీటిని 1000 నుంచి ఒక 1050 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు బట్టీలలో కాల్చబడుతాయని చెప్పారు. ఎస్ డబ్ల్యూ జి పైవులు




రసాయనాలు వాడకుండా పూర్తిగా పర్యావరణానికి అనుకూలమైన వని వెల్లడించారు. ఈ కారణాల చేత ప్రభుత్వం వారు అన్ని జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ సి బి, గ్రామపంచాయతీలు, డిటిపిసి లేఔట్లలో ఎస్ డబ్ల్యూ జి పైవులను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే దాదావు నాలుగు వేల మంది ఆధారపడిన మట్టి పైవుల పరిశ్రమలు మూతపడే అవకాశం ఉన్నందున తమను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## గీతం స్కాలర్ జపమాల రాణికి పీహెచ్డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ సెన్స్, హెదరాబాద్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని బి. జపమాల రాణిని డాక్టరేట్ వరించింది. 'సాధారణీకరించిన కుంభాకారం ద్వారా విరామం-విలువ ప్రోగ్రామింగ్ సమస్యల అధ్యయనం'పై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృాఎష్ణ కుమ్మరి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. రేఖ సిద్ధాంత వ్యాసం, సర్వోత్తమీకరణం సమస్య అనిశ్చితి డేటాను పరిష్కరించడానికి సాంకేతికతలను పరిచయం చేసిందని తెలిపారు. లాంజ్ ఫంక్షన్ సాడిల్ పాయింట్ పరిస్థితులు వివిధ రకాల విరామం విలువ ప్రోగ్రామింగ్ సమస్యలతో పాటు పరిష్కారాలు, వాటి నిర్మాణ లక్షణాలను కూడా పరిశీలించినట్టు డాక్టర్ కృాఎష్ణ, వివరించారు.జపమాల రాణి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హెదరాబాద్ అదనవు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సెన్స ఇన్చార్జి ప్రిన్సిపాల్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. రాజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కామ్రేడ్ దుర్గా ప్రసాద్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటు



కాప్రా,మేజర్ న్యూస్. కామ్రేడ్ దుర్గా ప్రసాద్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్ బోస్ అన్నారు. చర్లపల్లి, ఈసీ నగర్ లో కామ్రేడ్ దుర్గ ప్రసాద్ శనివారం అనా రోగ్య ంతో మర ణించారని, వారి భౌతిక కాయానికి సీపీఐ,ఏఐటీయుాసీ ఆధ్వర్యంలో ఎర్ర జెండాను పార్థివ దేహానిపై కప్పారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్ బోస్ వ రా ట్లా డ ు తే రా దుర్గాప్రసాద్ ఏఐటీయూసీ కార్మిక విభాగంలో ఎనలేని కృాఎషి చేశారని, నిత్యం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సాధన కోసం అవిరాళంగా కృా ఎషి చేశారని గుర్తు చేశారు. అటువంటి నిస్వార్థ వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నర్సింహా, శ్రీ నారాయణ, సుధాకర్, ఏఐటీయూసీ నేతలు రాం ప్రభు, మోహన్, సూర్య ప్రకాష్, కృాఎష్ణ రెడ్డి, పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

## జాగ్వర్ గ్రూప్ సూర్య శానిటేషన్ నూతన షోరూంను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిధులుగా విచ్చేసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డితో కలిసి బాచుపల్లి వోల్వో సర్వీస్ సెంటర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జాగ్వర్ గ్రూప్ సూర్య శానిటేషన్ నూతన షోరూంను ఆదివారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు ప్రొప్రైటర్ రవి కుమార్, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ చైర్మెన్ కిసాన్ కాంగ్రెస్ అన్వేష్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఆటిజంను జయించొచ్చు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:తల్లిదండ్రులకు సరైన అవగాహన లేక, ప్రాథమిక దశలో పిల్లల్లో వచ్చే బుద్ధి మాంద్యం సమస్యను గుర్తించకపోవడంతోనే అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని దివీస్ ల్యాబ్ ఎండి డాక్టర్ మురళీ కృాఎష్ణ దివిఅన్నారు. ప్రపంచ ఆటిజం డే సందర్భంగా బంజారాహిల్స్లోని కేబీఆర్ పార్కు వద్ద దివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో ఆటిజం అవగాహన నడక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధిపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని చిన్న వయసులోనే గుర్తిస్తే త్వరగా ఈ వ్యాధి నుంచి బయటపడవచ్చునని అన్నారు. తమ సంస్థ తరవున ఆటిజంతో బాధపడుతున్న చిన్నారుల స్వాంతన కోసం వారు ఆ సమస్య నుంచి బయటపడేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని అయినా కూడా దీని పట్ల అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా దివీస్ సంస్థకు చెందిన 300 మంది ఉద్యోగులతో పాటు వాకర్లు పెద్ద ఎత్తున ఈ అవగాహన నడకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో , దివీస్ ల్యాబ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.వి. రమణ, సిఎఫ్ ఓ ఎల్.కిషోర్ బాబు వైస్ ప్రెసిడెంట్లు ప్రకాశ్ దివి, ఎల్. రమేష్‌బాబు, డి. మధుబాబు, జీఎం లు కె. సుబ్బారావు, బి. వర ప్రసాద్, పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప కులాలను కించపరిస్తే సహించం

**- ఉప కులాలపై మందకృష్ణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి - ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశ్ మోచి డిమాండ్.**



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ఎస్సీ ఉప కులాలను కించపరిస్తే సహించమని, మందకృష్ణ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోని క్షమాపణలు చెప్పాలని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశ్ మోచి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కులాలను ఉద్దేశించి వారు మాట్లాడారు.. ఉపకులంలోని బైళ్ళ వర్గానికి చెందిన కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య కు వరంగల్ లోక్సభ టికెట్ ఇస్తే మందకృష్ణ తన వక్ర బుద్ధిని ప్రదర్శించడం సరికాదన్నారు. అణిచివేయబడుతున్న ఉపకులాలను మందకృష్ణ కాసులకు కక్కుర్తి పడి ఇంకా అణిచివేయాలని చూస్తే సహించమని హెచ్చరించారు. వర్గీకరణ మాదిగల కోసమేనా ఉపకులాల భాగస్వామ్యం లేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపిని అంటకాగుతూ ... రిజర్వేషన్ల ప్రక్రియకు తూట్లు పొడుస్తున్నాడని ధ్వజమెత్తారు. 30 సంవత్సరాలుగా తాము మందకృష్ణ వెంటనే నడుస్తున్నామని చెప్పారు. అయినా ఒక్క స్థానం ఉప కులాలకు దక్కితే మందకృష్ణ జీర్ణించుకోలేక, ఊరికొక్కరున్న ఉపకులాలకు టికెట్ ఎలా ఇస్తారని పార్టీలను విమర్శిస్తుండడం సిగ్గుచేటుగా ఉందని తెలిపారు. సర్పంచుల నుంచి మంత్రి పదవుల వరకు ఉపకులాలకు వాటా ఉండాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో నుంచి కాకుండా తహసీల్దార్ నుంచి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలన్నారు. ఉప కులాలకు ప్రత్యేక బోర్డు, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలో దాదాపు 30 లక్షల జనాభా ఉన్న తాము 75 ఏళ్లుగా అణచివేతకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 57 ఉప కూలాలకు ఎమ్మెల్యే, ఎంపీగా అవకాశం కల్పించలేదన్నారు. ఉప కూలాలకు ఎంపీ, ఎంఎల్ఏ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించి సామజిక న్యాయం చేయాలన్నారు. దండోరా ఉద్యమంకు కారణం అయిన సదా లక్ష్మి ఉపకులానికి చెందిన మహిళ అని గుర్తు చేశారు. ప్రతీ ఉద్యమంలో ఉప కూలాల పాత్ర ఉందన్నారు. ఉప కులాలను అణచివేసే వ్యాఖ్యలు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. దేశ జనాభాలో 34 షాతం ఉన్న ఎస్సీ ఉపాకులాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ ఉపకులాల నాయకులు సత్యనారాయణ, నర్సింగ్ మోరె, ఎ.స్వామి, శోభ, కర్నె రామారావు, మహేందర్, వేణు, శంకర్, పస్తం కుమార్, బాలరాజు, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నసత్రం ప్రధాన కార్యదర్శిగా చిక్కా దేవదాసు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :యాదాద్రి పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి అన్న సత్రం ప్రధాన కార్యదర్శిగా చిక్కా దేవదాసుయాదాద్రి పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి అన్న సత్రం ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ సంఘ సేవకులు చేనేత సామాజిక ఉద్యమ నాయకులు ఇందిరా గాంధీ ఎక్సె లెన్సీ అవార్డు గ్రహీత రాజయోగి డాక్టర్ చిక్కా దేవదాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ప్రముఖ న్యాయవాదులు చిలివేరు చంద్రయ్య, బూరం శంకర్,బిట్ల ఉప్పలయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని సత్ర అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తామని చిక్కా దేవదాసు తెలిపారు.

## సినీ మహిళా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలుగా నామినేషన్ వేసిన లలిత వెంకటగిరి ఫిల్మ్ ఫెడరేషన్ లో నామినేషన్ ప్రక్రియ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తెలుగు సినీ మహిళా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలుగా టి.లలిత నామినేషన్ వేశారు. ఆదివారం వెంకటగిరి తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యాలయం లో నామినేషన్ ప్రక్రియ సాగింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ సెక్రటరీ దొర, కోశాధికారి సురేష్ , వెల్లంకి శ్రీనివాస్ కి నామినేషన్ పత్రాలు అందజేశారు. లలిత కి మద్దతుగా అనేక మంది సభ్యులు కోలాహలంగా నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. లలిత ప్యానెల్ గెలువు తథ్యమని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు.

## కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం కొనసాగిన యాత్ర

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :భద్రాచలంలో ఈనెల 17వ తేదీన జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి సగర వంశ చక్రవర్తి శ్రీరాముని వంశీయులైన సగర/ ఉప్పరులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, వడిబియ్యం సమర్పించుట కొరకు హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయం నుంచి భద్రాచలం వరకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'మహా పాదయాత్ర' కార్యక్రమాన్ని చేపట్టారు.దానిలో బాగంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమరెడ్డి,ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ లు ఘన స్వాగతం పలికారు.ఉదయం కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర,యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్ సగర,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఛీర్ల విష్ణు సగర,బంగారి ఆంజనేయులు సగర,సగర సంఘం నాయకులు బూరుగుపల్లి గణేష్ సగర, ఎదుటి తిరుమలేష్ సగర లు పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్రను సుప్రీంకోర్టు న్యాయవాది, బోన్స్ వాన దేశం కౌన్సిలర్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది ఉదయ సగర, గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ సగర, సగర భగీరథ ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్.బి. ఆంజనేయులు సగర, యాదాద్రి అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కెపి రాములు సగర, సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ జాతీయ సలహాదారులు చాతిరి వెంకట్రావు సగరలు ముఖ్య అతథులుగా హాజరై జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జాతీయ సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్



ఉపాధ్యక్షులు ఉదయ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి సగర, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర, రాష్ట్ర నాయకులు చిలుక శ్రీనివాస్ సగర, మోడల ఆంజనేయులు సగర, దిండి శేఖర్ సగర, పెద్దబుద్దుల సతీష్ సగర, వేముల వెంకటయ్య సగర, లక్ష్మణ్ సగర, దామోదర్ సగర, లావణ్య శ్రీరామ్ సగర, అమృత సగర, రాములు సగర, హన్మంతు సగర, బలరాం సగర, మర్క సతీష్ సగర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ సగర, నల్గొండ జిల్లా అధ్యక్షులు గంట కృష్ణ సగర, వివిధ జిల్లాల సగర సంఘం నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతీయ సంఘాల నాయకులు, యువజన, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బయో బెవరేజెస్‌ను ప్రారంభించిన సినీనటి నేహా శెట్టి



హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశీయంగా చేసిన బయో బెవరేజెస్ శ్రేణిని బ్యో ఇండియా సంస్థ ప్రముఖ సినీనటి నేహా శెట్టి చేతుల మీదుగా హైద్రాబాద్ లో ఆదివారం ప్రారంభించింది.సినీనటి నేహా శెట్టి మాట్లాడుతూ...బయో బెవరేజెస్ ప్రోడక్ట్స్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. బయో బెవరేజెస్ ఆవిష్కర్త డాక్టర్ శ్రీనివాస్ అమర్‌నాథ్ మాట్లాడుతూ, త్మ ఉత్పులు సింథటిక్ రుచులు, రంగులు లేని సహజ సుగంధాలతో ఉంటాయ్ని..బయో బెవరేజెస్ ఏ సింథటిక్ రుచులు, రంగులను ఉపయోగించకుండా ఉత్తమ బొటానికల్స్, బయో ఆల్కలాయిడ్స్‌తో తయారుచేయబడ్డాయన్నారు. నేను ప్రపంచంలో వినియోగదారుల ఎంపికను దృష్టిలో ఉంచుకుని మొదటిసారిగా బయో బెవరేజెస్ ను అభివృద్ధి చేశాను, అని డాక్టర్ శ్రీనివాస్ అమర్‌నాథ్ తెలిపారు. సంస్థ మేనేజింగ్ డైర్క్ట శ్రీనివాస రాయ్లు మాట్లాడుతూ.. ఇటీవ్ల యూఎస్‌లో నిర్వ్హించిన ఓ కార్యక్ర్మంలో బ్యో బెవరేజెస్ ప్రృంస్లు అందు కున్నాయ్న్నరు. మన భారత దేశం లో వివిధ రాష్ట్రాల్లో బయో బెవరేజెస్ కస్టమర్లకి అందుబాటులో ఉన్నాయని జి.వి.నాయుడు డైరెక్టర్ గ్లోబల్ సేల్స్ తెలిపారు

# స్ప్రింగ్ విల్లేలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం 30వ డివిజన్ స్ప్రింగ్ విల్లేలో స్థానిక కాలనీ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మల్కాజ్ గిరి నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువునకు కృషి చేయాలని, ఎల్లవుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే వ్యక్తి సునీతని, భారీ మెజారిటీతో పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని, అందుకు మనమందరం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి,నిజాంపేట్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, జర్నలిస్ట్ కాలనీ ప్రెసిడెంట్ మారుతి సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ లాలయ్య, స్ప్రింగ్ విల్లే కాలనీ అసోసియేషన్ ముఖ్య సభ్యులు, స్థానిక నివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మోహన్ యాదవ్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీ సెకేంద్రాబాద్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జుబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్లో ఆదివారం నిర్వహించారు. సమావేశం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుబ్లీహిల్స్ డివిజన్ ఇంద్రానగర్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మోహన్ యాదవ్‌తో ప్రత్యేకంగా మాట్లాడి కాంగ్రెస్ పార్టీ గెలిపించడానికి కృషి చెయ్యాలని చెప్పారు. కార్యక్రమం లో ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కంటెస్ట్ ఏంఎల్ఏ విజయారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అమలు కానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

## మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి




కొండపాక మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినది ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డిలు తెలిపారు ఆదివారం మండల పరిధిలోని కొండపాక ప్రెస్ క్లబ్బు ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి కరువును తీసుకొచ్చిందని వారు అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని వైష్ణవి గార్డెన్ లో ఈ నెల 11 వ తేదీన మండల స్థాయి నేతలు, కార్యకర్తలతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి లు, బిఆర్ఎస్ పార్టీ నేతలు హాజరవుతారని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజును చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపరించిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ అధికారంలో రావడానికి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలైన రెండు లక్షల రుణమాఫీ, 4 వేల పెన్షన్, మహిళలకి 2,500, రైతాంగానికి కావాల్సినటువంటి 24 గంటలు కరెంటు గానీ సాగునీరు అందించడంలో, గ్రామీణ ప్రాంతాలలో మంచినీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను కప్పిపుచ్చుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ కేసుల రూపంలో ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఎండగట్టాలంటే వెంకటరామిరెడ్డి నీ రెండు లక్షల పైచిలుకు మెజార్టీ ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్ష్మీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాజీ రైబాస మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య,బారాస మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్,పెద్దంకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియానే ప్రపంచానికి వెలుగు

## చైర్మన్ ప్రతాపరెడ్డి దేవేందర్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : మీడియాతోనే ప్రపంచానికి జ్ఞానం పెంపొందిస్తుందని రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి డి సీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి లు అన్నారు ఆదివారం మండల పరిధిలోని దుద్దెడ ఎల్లమ్మ ఆలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన ఉమ్మడి కొండపాక నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని జర్నలిస్టులతో కలిసి ప్రారంభించి వారు మాట్లాడారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి, సమాజానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజల సమస్యలను నిరంతరం ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేలా కృషి చేయడం లో కీలక పాత్ర పోషిస్తారని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జర్నలిస్టు వృత్తి చాలా సాహసోపేతమైనదని, జర్నలిస్టు లు ప్రజల పక్షాన నిలబడి, వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్ష్మీ రెడ్డి ప్రభాకర రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రెడ్డి, భూం రెడ్డి, మాజీ ఎంపీపీ ర్యాగాల సుగుణ దుర్గయ్య, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నెలలకు ఒకసారి రక్త దానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని రక్తదానం చేయడం అంటే ఇంకొకరి ప్రాణాలు కాపాడడం అని అన్నారు రక్త దానం చేసిన



ప్రతిఒక్కరికి అభినందించారు మరియు సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షట్కార్ లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రాజ్ కుమార్ ప్రెసిడెంట్ సాయికుమార్ సీనియర్ సభ్యులు వెంకట్రావు చంద్రశేఖర్ మహేష్ కుమార్ రవికుమార్ డా.నారాయణ దశరథ్ ముదస్సిర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సావర్కర్ సేవా సమితి చలివేంద్రం




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సావర్కర్ సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. రోజురోజుకీ పెరుగుతున్న వేసవి వేడిమిని తట్టుకోలేక వివిధ గ్రామాల నుండి వచ్చే (ప్రజలు) ప్రయాణికులు తాగు నీటి కోసం విలవిలలాడుతున్నారు, ప్రజల బాధను అర్థం చేసుకున్న సావర్కర్ సేవ సమితి ఆధ్వర్యంలో వారి దాహార్తిని తీర్చనికి కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

# నిరుద్యోగుల సంక్షేమసంఘం జిల్లానూతన కార్యవర్గం ఎన్నిక



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : నిరుద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల పరిధిలోని అంకెనపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిరుద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పి.రవీందర్, ఉపాధ్యక్షుడిగా భగవాన్ రావు, ప్రధాన కార్యదర్శిగా గొల్ల రాములు,వర్కింగ్ ప్రసిడెంట్ గా శివరాజ్ పాటిల్, సంయుక్త కార్యదర్శిగా పి మల్లేశం, కోశాధికారిగా శివప్రసాద్, జాయింట్ సెక్రెటరీ గురు పాదం సభ్యులుగా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశంలో బి శ్రీశైలం ఆర్ రాజు పి మల్లేశం ఎం మోహన్ పి రంజిత్ రెడ్డి జి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ ప్రవేట్ రంగంలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే వచ్చేలా కృషి చేస్తామన్నారు.స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు కాకుండా,స్థానికేతరులకు ఉద్యోగాలు ఇస్తూ, స్థానికులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. జిల్లాలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు చేసిన స్థానికులకు ఉద్యోగాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటుచేసి స్థానిక యువకులకు నైపుణ్యం పెంపొందించి తగు పరిశ్రమంలో ఉపాధి కల్పించాలని నిరుద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు రవీందర్ తెలియచేశారు.

# ప్రశాంతంగా ముగిసిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

## రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాల్లో ఆదివారం ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆరో తరగతి కి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. 7, నుంచి 10 తరగతులకు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్ష నిర్వహించారు.ఆరో తరగతిలో 240 మందికి 221 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏడో తరగతిలో 89 మందికి 79, ఎనిమిదో తరగతిలో 65 మందికి 58, 9వ తరగతిలో 53 మందికి 46, పదో తరగతిలో 10 మందికి 8 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ తెలిపారు.

సూర్య
సోమవారం 8 ఏప్రిల్ 2024

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నోముల శ్రీకాంత్ ముదిరాజ్ నియామకం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శిగా నోముల శ్రీకాంత్ ముదిరాజ్ కు నియామక పత్రాన్ని ఆదివారం రోజు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మానెగళ్ళ రామ కిష్టయ్య ముదిరాజ్ సమక్షంలో,జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్ పుట్టి అక్షయ్ కుమార్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ గారికి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘానికి పార్టీలకతీతంగా సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.సంఘనీ అభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేస్తానని సంఘం అభివృద్ధికి పాటుపడతానని సంఘ అభివృద్ధి కి నా కృషి ఎల్లవేళలా ఉంటిందని,అందరికీ అందుబాటులో ఉండి ముదిరాజ్ సంఘానికి అభివృద్ధికి పాటుపడుతూ మీ అందరి సహకారాలతో ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మూగ లక్ష్మయ్యముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సప్త ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ :నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ చాప్ట గ్రామనీలో నెల రోజులుగా జరుగుతున్న సప్త ముగింపు కార్యక్రమంలో పాల్గొని ఆ భగవంతుని ఆశీస్సులు తీసుకొని నారాయణఖేల్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండదు కోరుకొని భజన మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ తీర్థ ప్రసాదం తీసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో చందర్ పాటిల్ సంగ్రామ్ గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మల్లన్న స్వామి దర్శించుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల్ ఎల్గోయ్ గ్రామంలో ఆదివారం బీరప్ప మండలి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీరప్ప స్వామినీ మరియు మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి హారతి తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి అనంతరం వారినీ ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానంచడం జరగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి రాజు యాదవ్ అశోక్ లక్ష్మ రెడ్డి గోపాల్ రెడ్డి రమేష్ యాదవ్ శివాజీ పటేల్ జానీ పటేల్ మోహన్ రెడ్డి అంజన్న మల్లన్న మాణిక్ విఠల్ రెడ్డి పండరి రావ్ భక్తులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాటా శ్రీనివాస్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం మాదారం గ్రామంలోని సుదర్శన్ వారి బృందాలతో ఆదివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో మాదారం యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి మైక్ సెట్ బహూకరణ




కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధి చెందిన తునికి నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయానికి మైక్ సెట్ను బహూకరించారు. శివంపేట్ మండలం దొంతి గ్రామానికి చెందిన బుద్దుల బిక్షపతి తన వంతు సహాయంగా శ్రీ తునకి నల్ల పోచమ్మ అమ్మవారికి రూ.12వేలతో మైక్ సెట్ బహూకరించారు. ఆదివారం సెలవు దినం కావడంతో నల్ల పోచమ్మ ఆలయం భక్తులతో రద్దీగా మారింది. జిల్లాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి అందంగా అలంకరించిన బోనాలను అమ్మవారికి సమర్పించి ఓడి బియ్యం, పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో మోహన్ రెడ్డి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డిలు భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, ఆలయ సిబ్బంది రాజు, భక్తులు ఉన్నారు.

# అబద్ధాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

మేజర్ న్యూస్,నంగునూర్:- అచరణలో సాధ్యం కానీ హామీలను ఇస్తూ అబద్దాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం నంగునూరు మండలం సిద్దన్నపేట లోని ఒక ప్రవేటు ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ అధ్యతన నిర్వహించిన బి అర్ ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్ 9 ఏళ్ల పాలనలో పోనీ కరెంట్ ఇప్పుడు ఎందుకు పోతుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ సీఎం ఉండగా ఒక్క గంట కూడా కరెంట్ పోలేదని చెప్పారు.బీఆర్ఎస్ పోయింది,కరెంట్ కష్టాలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ వచ్చింది,కరెంట్ కష్టాలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు కష్టాలు పోవాలంటే మళ్ళీ కేసీఆర్ పాలన రావాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు అబద్ధాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు.నాడు పక్కా రాష్ట్రం వాళ్ళు తెలంగాణ కు అన్యాయం చేస్తే, నేడు సొంత రాష్ట్రం కాంగ్రెస్ నాయకులే రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డైరెక్షన్,హరీశ్ రావు ,కేటీఆర్ సూచనల మేరకు ఎంపీగా పోటీ చేసే అవకాశం దక్కిందన్నారు. పేద విద్యార్థుల కోసం రూ100 కోట్లతో పి వి ఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మెదక్ లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం అయింది, కానీ మెజార్టీ కోసమే కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలు తెలిసిన కలెక్టర్ గా నన్ను భారీ మెజార్టీ తో ఎంపీగా గెలిపిస్తే ప్రజాసేవలో ముందుంటానని పేర్కొన్నారు.

# సమాజసేవకుడు 'ఆళ్లరామకృష్ణ'కు ఉగాది విశిష్ట పురస్కారం ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీక్రోధి ఉగాది సందర్భంగా తెలుగు భాషా చైతన్యసమితి బడాసాహెబ్ ఆధ్వర్యంలో నల్లకుంట శంకరమఠంలో 'ఉగాది విశిష్టపురస్కారాన్ని' సమాజసేవకుడు, బీసీ ఉద్యమకారుడు ఆళ్లరామకృష్ణకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కవులకు ,సాహితీకారులకు సామాజిక స్పృహ ఉండాలని కోరారు. డిప్రెషన్‌లో ఉన్నవారికి స్ఫూర్తినిచ్చేలా 'అగాధమగు జలనిధిలోన ఆణిముత్యమున్నటులే'అనే స్ఫూర్తిని కవులు ఇస్తారని అన్నారు. 'జగమే మాయ' అంటూ తాత్విక సందేశాన్ని (దేవదాసు చిత్రం)ఇచ్చేదీ కవులేనని అన్నారు .'ధనమేరా అన్నింటికీ మూలం' అని లక్ష్మీనివాసంచిత్రంలో ఓ తండ్రి తన కుమారుడికి చెప్పడం..ఇలాంటి సినీగీతాలు ,సాహిత్యం కవులు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని ఆయన వివరించారు. తాను సాంకేతిక నిపుణుడు గా 35యేళ్ళకు పైగా ఎలక్ట్రిసిటీ విభాగంలో బాధ్యతలు నిర్వహించడం జరిగిందన్నారు.అసిస్టెంట్ ఇంజనీర్ నుండి చీఫ్ ఇంజనీర్‌గా ఉన్నత పదవులు సాధించడం జరిగింది అన్నారు.రిటైర్మెంట్ అయ్యాక నిస్సాహాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన పిటీషన్లు వేసి సమాజానికి , బీసీ సమాజానికి ఎన్నో ప్రయోజనాలు కల్పించేదందకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.తెలుగు భాషా అభిమానం ఉందని, కళల పట్ల అభిరుచి ఉందని అన్నారు. తనకు ఉగాది విశిష్టపురస్కారాన్ని ప్రదానం చేసిన సంస్థకు ఆళ్లరామకృష్ణధన్యవాదాలు తెలిపారు. తెలంగాణసాహిత్య అకాడమీ కార్యదర్శి డా.బాలాచారి, కవి ఘంటా మనోహర్‌రెడ్డి, రామకృష్ణచంద్రమౌళి,డా.రాధకుసుమ,డా.నాళేశ్వరం శంకరం,డా.జయరాములు అతిథులుగా పాల్గొని సమాజసేవకుడు ఆళ్ళరామకృష్ణను ఆత్మీయం గా సత్కరించి అభినందించారు.

# వనస్థలి కాంత్రి లయన్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

- క్లబ్ సేవా కార్యక్రమాలను అభినందించిన ప్రముఖులు
- వారం రోజుల్లో క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలి క్రాంతి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వనస్థలిపురం హుడా పార్క్ వద్ద ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాదు రీజియన్ చైర్ పర్సన్ లయన్ సాధు శ్యాం ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 103 మంది పాల్గొని మధు మేహ, బిపి పరీక్షలు చేయించుకున్నారు. పార్కుల్లో వాకింగ్ చేసే వారు పరీక్షలు చేయించుకొని క్లబ్ వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఎవరైనా సరే క్లబ్‌లో చేరి ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు తెలిపారు. రాబోయే వారం రోజుల్లో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ కార్యదర్శి నందిరాజు లక్ష్మినారాయణ తెలియజేశారు. ఎం.ఎస్.రెడ్డి హాస్పిటల్ మౌలాలి హౌసింగ్ బోర్డు లో ఆర్ధికంగా వెనక బడిన వారికి ఉచిత కంటి పరీక్షలు, శస్త్ర చికిత్స చేసి కంటి అద్దాలిస్తారని అధ్యక్షుడు లయన్ వాసుదేవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు లయన్ ఎం. వాసుదేవరావు, లయన్



నందిరాజు లక్ష్మినారాయణ, కోశాధికారి లయన్ ఎన్ మహేష్‌కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షులు లయన్ డా. మారంరాజు రామచంద్రరావు, లయన్ మారంరాజు సంధ్యారాణి, లయన్ వీరప్ప, లయన్ వెంకటస్వామి, లయన్ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'గవర' సామాజిక వర్గాల చైతన్యానికి స్ఫూర్తి 'శ్రీగౌరీ సేవాసంఘం'



ముషీరాబాద్/రవీంద్రబాద్,మేజర్‌న్యూస్ ః డా.ఆళ్లరవి, ఆళ్ల అప్పలరాజు,, ఆళ్లరామకృష్ణ, ఆళ్లసింహాద్రి (ఆళ్లసాంబయ్య,గంగాయమ్మ పేరున ),కొణతాల రామకృష్ణ ,బుద్దా ప్రకాశ్ ,బి.సాహెబ్ నాయుడు, బి.రమాదేవి, ఆళ్లరామకృష్ణ, వాణి,డా.ఎం.విజయప్రసాద్–తదితరుల సేవా భావంతో గౌరీభవనం నిర్మాణం అయ్యింది. శ్రీగౌరీసేవా సంఘం ఏర్పాటైంది, నగరంలో సుమారు 10వేలకు పైగా గవర సామాజికవర్గం నివసిస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో అత్యున్నత పదవుల్లో ఉన్నవారు ఉన్నారు. వివిధ రాజకీయ పదవులు పోషించిన వారు ఉన్నారు. ఈ సమాజిక వర్గంలోని పేదవారిని ఉద్ధరించేందుకు, విద్యాఉద్యోగ సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు నిరంతరం కృషిచేస్తున్నట్లు ఆళ్లరాహకృష్ణ,బుద్ధప్రకాశ్ పేర్కొన్నారు. తిరుమలగిరిలో గౌరీభవనం నిర్మించి, గవర సామాజిక వర్గాల అభ్యున్నతికి కృసిచేస్తున్నట్లు ఆళ్ళరామకృష్ణ తెలిపారు.2007ఈ భవన నిర్మాణం ప్రారంభమైందన్నారు.శ్రీగౌరీమాత విగ్రహ ప్రతిష్ట 2007 అక్టోబర్ లో జరిగిందన్నారు.గౌరీభవనజ,శ్రీగౌరీ మాతా ఆశ్రమము, శ్రీగౌరీ గవర సేవాసంఘం తిరుమల గిరిలో ఈ సామాజికి వర్గాలకు అందుబాటులో ఉందని ఆల్లరామకృష్ణ, బుద్ధప్రకాశ్ తెలిపారు. ఎస్వీరావు, శ్రీనివాస్‌నాయుడు కూడా గౌరీమాత ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. కార్తీకమాసం చివర ఆదివారం గవర సామాజిక వర్గం పెద్దసంఖ్యలో ఇక్కడ పాల్గొని తమ వర్గాల చైతన్యానికి దోహదపడ్తారని తెలిపారు.

## ప్రజలకు హైదరాబాద్ అభివృద్ధి గురించి

# ప్రతి ఒక కార్యకర్తలు తెలియజేయాలి

ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్... ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఎం.ఎల్.ఏ లు కాలేరు వెంకటేష్ , ముఠా గోపాల్ , మాగంటి గోపీనాథ్ , కార్పొరేటర్లు మన్నే కవిత రెడ్డి , వెల్దాండ వెంకటేష్ , మాజీ కార్పొరేటర్ హేమలత , మాజీ లైబ్రరీ చైర్మన్ ప్రసన్న లక్ష్మీ , ఉద్యమకారులు ఉమ , కాంచన , జలాల్ , నిసర్ , శంకర్ , కిరణ్ , సారంగపాని , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు... అనంతరం సికింద్రాబాద్ పార్లమెంట్ ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ మాట్లాడుతూ... ఏ పిలువు ఇచ్చిన ముందుకు నడిచే ప్రతి బి.ఆర్.ఎస్ కార్యకర్తకు పేరు పేరు న కృాఎతజ్ఞతలు తెలుపుతున్నాను.హైదరాబాద్ లో జరిగిన అభివృాఎద్ధి గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బి.ఆర్.ఎస్ కార్యకర్త పై ఉంది.హైదరాబాద్ ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన ఉండి భారీ మెజారిటీ తో ఎం.ఎల్.ఏ లు గా గెలిపించింద్రు. ఎవరు అధైర్యపడకండి మేమంతా మీ వెంటే ఉంటాం. ఏ సమస్య ఉన్న అందరికి అండగా ఉంటాం. దీనిపై నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాను. అటు కేంద్ర , రాష్ట్ర రెండు ప్రభుత్వాలతో ఇప్పుడు మనం కొట్లాడబోతున్నాం.దేనికి భయ పడే అవసరం లేదు. 14 ఏండ్ల ఉద్యమ సమయంలో బయపడలేదు.ఇప్పుడు ఎందుకు భయపడాలి.సోషల్ మీడియా లో హైదరాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.ఎల్.ఏ పై అసత్య ప్రచారాలు జరుగుతున్నాయి.వీటిని ఎవరు నమ్మకండి.ఇదంతా కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే.పార్టీ మీద విధేయత , పట్టుదల ఉంటే ఏదో ఒకరోజు అవకాశలు వస్తాయి . మా సికింద్రాబాద్ లో ఒక వ్యక్తి ఉన్నాడు శోభన్ రెడ్డి ఉన్నాడు. కేటీఆర్ వద్దు అన్న వాళ్ళతో కొట్లాడి తార్నాక డివిజన్ కార్పొరేటర్ ఇప్పించి డిప్యూటీ మేయర్ గా చేసిన కానీ అందరికన్నా ముందు నమ్మిన పార్టీని మోసం చేసి పోయిండు.అయిన తార్నాక బి.ఆర్.ఎస్ కార్యకర్తలు ఒక్కరు కూడా వేరే పార్టీ లోకి పోలేదు.ఇది పార్టీ పై ఉన్న నిజమైన ప్రేమ....నేనైతే 24 గంటలు కార్యకర్తలు మధ్యలో నే ఉంటాను.కార్యకర్తలు లేనిదే నేను లేను. ఏదైనా ఆపద వస్తే మీ వెంటే నేను ఉంటా తప్ప ఎక్కడికి పోను నేను. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి లో ఇప్పుడుఐదుగురు ఎం.ఎల్.ఏ లు ఉన్నాం.కొట్లాడుతాం – నిలబడుతాం...ప్రతి ఒక్క కార్యకర్త మీ ఎన్నిక అని ముందుకు కదలండి. బి.ఆర్.ఎస్ పార్టీ ని అత్యధిక మెజారిటీ తో పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించండి అని కోరారు.

# మత సామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ముఖ్యంగా హిందూ, ముస్లిం ఐక్యతకు ఇఫ్తార్ విందులు ప్రతీకలు అని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వార్ రోడ్డులో సీనియర్ టీఆర్ఎస్ నాయకులు, అడ్వకేట్ ముదబిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, ముస్లిం పెద్దలు హాజరై పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న ముదబిర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముద్దగౌని జగన్‌గౌడ్, కొలిశెట్టి సంజయ్‌కుమార్, మిట్టా రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



వనస్థలిపురం,డేజర్‌న్యూస్ఃఈనెల 14న డా. బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు, నెల 11న మహాత్మ జ్యోతి బా పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కార్పొరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు ఆదివారం ఎసిపి కాశిరెడ్డితో కలిసి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు చెన్నోజు శ్రీనివాసులు, నందిగామ వెంకటేష్‌లు తెలిపారు. ఉత్సవాలలో ప్రముఖులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై అంతర్జాతీయ ప్రమాణాలతో అందరికి సమాన విద్య, పేదలకు ప్రవేశాలు లేని పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ యూనివర్శిటిలను బహిష్కరిద్దాం అనే అంశంపై చర్చ జరుగుతుందని, విద్య యొక్క నాణ్యత స్థాయి అందరికి ఒకే రకంగా అందాలన్నదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లక్ష్యం అన్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రముఖుల ప్రసంగాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, బైక్ ర్యాలీ, బోజన ఏర్పాట్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంబద్కేర్ విగ్రహ నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ వెంకటేష్, అన్నపోసల వెంకటేష్, బొమ్మ రఘురామ్‌నేత, ఎస్. దుర్గయ్యగౌడ్, డాక్టర్ సత్యప్రకాష్, రాపోలు లింగస్వామి, రామస్వామి, రాగిఫణి సతీష్‌కుమార్, యోగేష్‌యాదవ్, ఎర్రోళ్ల వెంకట్, గణేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహర్‌కు సంఘీభావం

## తుమరాడ శ్రీనివాసరావు నాయుడు

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః జనసేన పార్టీనుండి తెనాలి శాసన సభకు పోటీ చేస్తున్న నాదెండ్ల మనోహర్ గెలుపు తథ్యమని ఆలిండియా తూర్పుకాపు సంక్షేమ సంఘం– ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి తుమరాడ శ్రీనివాసరావు నాయడు(హైదరాబాద్) పేర్కొన్నారు. నాదెండ్ల మనోహర్‌కు తూర్పుకాపులు సంపూర్ణ మద్దతు,సంఘీభావం తెలుపుతున్నామన్నారు.తెనాలిలో పర్యటించి జనసేన తరఫున నాదెండ్ల గెలుపుకోసం విస్తృతంగా ప్రచారంలో తూర్పుకాపులు పాల్గొంటున్నారని తుమరాడ తెలిపారు.తుమరాడ ఆధ్వర్యంలో తూర్పుకాపుల బృందం నాదెండ్ల గెలుపు కోసం తెనాలి నియోజకవర్గంలో పర్యటించారు. నాదెండ్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నాదెండ్ల గెలుపు తూర్పుకాపు సామాజిక వర్గాల అభ్యున్నతికి మలుపు అని తుమరాడ అన్నారు ఈమేరకు తుమరాడ ఓ పత్రికాప్రకటనలో ఈ వివరాలను తెలిపారు.

# కాంగ్రెస్ వాగ్దానాలను ప్రజలు నమ్మరు : కొండా





హైదరాబాద్, మేజర్ న్యూస్: అటు రాష్ట్రంలో ఇటు దేశంలోనూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదన్నారు మాజీ ఎంపీ బీజేపీ చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన వికారాబాద్ జిల్లా ధారూరు మండలంలో ఆయన పర్యటించారు.

ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పేరుతో ప్రజలను చెంప దెబ్బలు కొట్టేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ నాయకులు రెండు పైసలు కూడా మాకు చేయలేకపోయారని కొండ విశ్వేశ్వర్ రెడ్డి దేవా చేశారు. నిరుద్యోగ భృాఎతి ఇవ్వకుండా యువకులను మోసం చేశారన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామాల్లోకి వెళ్లిన తనను నిరుపేద వృాఎద్ధులు ఎదురు వచ్చి పెన్షన్ పెంచలేదని వాపోతున్నట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. అటు కరెంటు ఇటు నీళ్లు సమస్య రోజురోజుకూ పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో చిల్లిగవ్వ కూడా లేదన్న విశ్వేశ్వర్ రెడ్డి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో వికారాబాద్ జిల్లాలో గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నానన్నారు. ధరూర్ మండల కేంద్రంతో పాటు మన్ననూరు సోమరం, పీలారం, రాళ్లచిత్తంపల్లి, గడ్డమీది గంగారం, నాగారం, మామిడి కలాన్ గ్రామాల్లో కొనసాగిన బిజెపి ప్రజా ఆశీర్వాద యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. గ్రామాల్లోని బిజెపి శ్రేణులతో పాటు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు పలికారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రజా ఆశీర్వాద యాత్రలో వికారాబాద్ జిల్లా బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు బిజెపి నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ, అవగాహన శిబిరం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రతి ఒక్క పౌరుడికి నాణ్యమైన ఆరోగ్యం, సరైన విద్య ,శుభ్రమైన నీరు ,స్వచ్ఛమైన గాలి అందినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని గాంధీ ఆసుపత్రి జనరల్ మెడిసిన్ సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు తెలంగాణ వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ ప్రతిభా లక్ష్మీ అన్నారు. ఆదివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఫూల్ బాగ్ చమన్ జిహెచ్ఎంసి గ్రౌండ్స్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రోగాలపై అవగాహన శిబిరం ,ర్యాలీ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పౌష్టికాహారం, సురక్షితమైన ఇల్లు ,ఆరోగ్యకరమైన వాతావరణం లో, వివక్ష లేని జీవితం గడిపి హక్కు ఉంది అనే దానిమీద అవగాహన కోసం ఈ ఏడాది నా ఆరోగ్యం ...నా హక్కు అనే థీమ్తోతో ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు ప్రపంచ ఆరోగ్య దినం జరుపుకుంటున్నారని వివరించారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్రం డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్ మాట్లాడుతూ.. అనారోగ్యం లేకపోవడం మాత్రమే ఆరోగ్యం కాదని, ఆరోగ్యం అంటే శారీరకంగా ,మానసికంగా సామాజికంగా బాగుండటం ,మంచి ఆహారం ,ప్రతిరోజు వ్యాయామం, సరి అయిన నిద్ర, ఒత్తిడి లేని జీవితం, వ్యసనాలకు దూరంగా ఉండటం, దీర్ఘకాలిక రోగాలను అదుపు పెట్టుకోవడం వల్ల మాత్రమే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని వివరించారు.

తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ... ప్రస్తుతం నగరంలో ప్రతి నలుగురిలో ఒకరు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ,బిపి ,క్యాన్సర్, చెక్కర వ్యాధి ,గుండె జీర్ణకోశ




వ్యాధులు పెరగటానికి ఆహార అలవాటులే కారణం అన్నారు. ప్రతి ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రం నుంచి ఒకరికి ఇచ్చే వైద్య శిరోమణి అవార్డు 20 24 ను ఈ ఏడాది డాక్టర్ ప్రతిభాలక్ష్మిని ఎంపిక చేసామని ఈ సందర్భంగా శాలువా, పూలమాల ,జ్ఞాపికతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాతబస్తి టీసీసీ అధ్యక్షులు శ్రీ ఎస్ రామకృాఎష్ణశాస్త్రి ,జివిఎంజి కోచ్ లు బొక్క సత్యనారాయణరెడ్డి (జిమ్ శ్రీ మహిపాల్ (కరాటే ) ,వినయ్ (యోగ), శ్రీకృాఎష్ణ (స్కేటింగ్ )శ్రీ ప్రతాప్ ప్రదీప్ ( బాక్సింగ్ )తోపాటు పాతబస్తీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాశమని శ్యామ్ రావు ముదిరాజ్, కుమారి ఎస్. కావ్య, శ్రీ. శ్రీమంతుల అక్షిత్, ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ ఇంజనీర్ సురేందర్ రెడ్డి, శ్రీకాంత్, మహర్షి, చారి తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడాకారులు యువకులు, ప్రకాష్ చేతబట్టి వివిధ వ్యాధులపై నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు.

# ఐపీసీ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిగా ఉదయలక్ష్మీ: ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షులు కె .బి.శ్రీధర్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపీసీ) పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, వికలాంగ్ జంగ్ విభాగం జాతీయ అధ్యక్షురాలు శివలంక నాగ ఉదయలక్ష్మిని బరిలో నిలువుతున్నట్లు ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షులు కెబి.శ్రీధర్ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ.. మాతృాఎప్రేమతో పరిపాలన తమ పార్టీ లక్ష్యం అన్నారు. ఉదయలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఉదయలక్ష్మీ మాట్లాడుతూ.. భారత రాజకీయ పార్టీ చరిత్రలో ఏ పార్టీ కూడా దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించలేదని అన్నారు. దివ్యాంగులకు కేవలం పెన్షన్లు మాత్రమే ఇస్తే సరిపోదు అన్నారు. తమ పార్టీ అభ్యర్థులుగా గెలిపిస్తే అత్యంత సామాజిక బలహీన వర్గమైన దివ్యాంగులను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తామన్నారు. వికలాంగులం ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతాం అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వాసుదేవ రావు, భాస్కర్ నేత, ఆవుల అల్లాజీ యాదవ్, కొండల్ రావు, సరిత, నవీనరాణి, నాగభూషణం పాల్గొన్నారు.

# ఎస్బిఐ తో అపోలో మైక్రో సిస్టం లిమిటెడ్ 252 కోట్ల రూపాయల టర్మ్ లోన్ ఒప్పందం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: కస్టమ్-బిల్ట్ ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రో-మెకానికల్ సొల్యూషన్స్ డిజైన్, డెవలప్ మెంట్ మరియు అసెంబ్లింగ్ లలో అగ్రగామిగా ఉన్న అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ (బి.ఎస్.ఈ : 540879, ఎన్.ఎస్. ఈ: అపోలో) 252 కోట్ల రూపాయల టర్మ్ లోన్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. విలువ రూ. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ()తో 252.5 కోట్లు రుణం యొక్క స్వభావం టర్మ్ లోన్ , మరియు వర్కింగ్ క్యాపిటల్ , క్రెడిట్ సౌకర్యాల పునరుద్ధరణ మరియు మెరుగుదల మొత్తం లో రూ. 110 కోట్లు, రాబోయే ప్రాజెక్ట్ అమలు కోసం, హైదరాబాద్ హార్డ్‌వేర్ పార్క్‌లో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ ఫర్ ఇంజీనియస్ డిఫెన్స్ సిస్టమ్స్ మరియు వర్కింగ్ క్యాపిటల్ , క్రెడిట్ సౌకర్యాల పునరుద్ధరణ మరియు రూ. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి 142.50 కోట్ల కు గాను కేటాయించినట్లు పేర్కొంది. అంతకుముందు, ఫిబ్రవరిలో, ఇంజీనియస్ డిఫెన్స్ సిస్టమ్స్ కోసం ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌కు శంకుస్థాపన కార్యక్రమం మరియు శంకుస్థాపన చేసినట్లు కంపెనీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లోని పహాడీ షరీఫ్‌లో ఉన్న హార్డ్‌వేర్ పార్క్-2 వద్ద 5 ఎకరాల స్థలంలో సామర్థ్య విస్తరణతో సౌకర్యాలను పెంపొందించడం ద్వారా కంపెనీ తన తయారీ మౌలిక సదుపాయాలను విస్తరించేందుకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్. క్షిపణులు మరియు దాని ఉప-వ్యవస్థలను తయారు చేయాలని మరియు ఈ సదుపాయంలో ఆయుధాల ఎం.అర్.వో లను కూడా చేపట్టాలని భావిస్తోంది. ఈ సదుపాయం ద్వారా అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ మరియు అన్‌మ్యాన్డ్ గ్రౌండ్ సిస్టమ్స్‌ను తయారు చేయడానికి కంపెనీ కలిసి పనిచేస్తోంది. ఈ తయారీ కేంద్రం సుమారు ఐదు ఎకరాల స్థలంలో మొత్తం 3,50,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడుతుంది. అడుగులు రూ. 210 కోట్ల మొత్తం పెట్టుబడితో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఎండ్-టు-ఎండ్ తయారీ మరియు క్వాలిఫికేషన్ సెటప్‌తో. దాదావు 400 మందికి అదనంగా ఉపాధి కల్పించాలని కంపెనీ భావిస్తోంది. (ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ ఫర్ ఇంజీనియస్ డిఫెన్స్ సిస్టమ్స్) పేరుతో ఏర్పాటు చేసిన ఈ సదుపాయానికి శంకుస్థాపన మరియు శంకుస్థాపన కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వంలోని పరిశ్రమలు వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఫిబ్రవరి 19న నిర్వహించారు.

## విజయవాడ శ్రీ కనకా దుర్గా అమ్మవారిని దర్శించుకున్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ :ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తూ.. అనుగ్రహిస్తోందని, ఆ అమ్మ చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, శంభీపూర్ క్రిష్ణ ఆకాంక్షించారు. ఆదివారం విజయవాడలోని శ్రీ కనకా దుర్గా అమ్మవారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, నాయకులు శ్రీశైలం యాదవ్, సుంకరి రమేష్, శ్రీకాంత్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి స్నానంతో మురిసిన సాధకులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని చంద్రమౌళీ గార్డెన్లో ఆదివారం జరిగిన సాముహిక మట్టి స్నానం కార్యక్రమంలో యోగ సాధకులు , ఆరోగ్యభిలాషులు మురిసిపోయారు. వ్యాస మహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ యోగా , ఉద్యోగ , ఆధ్యాత్మిక , స్వచ్ఛంద , వ్యాపార సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.ఎన్ స్వామి మాట్లాడుతూ మట్టి స్నానంతో వివిధ రకాల వ్యాధులను దూరం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు . వైద్యశాస్త్రం కూడా ఈ విషయాన్ని నిర్ధారిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ యోగా రామిరెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి వస్తున్న సాంప్రదాయాలు , జీవన శైలులు ప్రజలను రోగాలకు దూరంగా ఉంచుతాయని చెప్పారు. వాటికి దూరమైన కొలది సమాజం ఆస్పత్రికి దగ్గర అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగ శిక్షకులు తోట సతీష్ ఆధ్వర్యంలో మట్టి లేపనంతో సాధకులు యోగ సాధన చేశారు. వివిధ ఆయుర్వేద వనమూలికల లు కలిపి ప్రత్యేకమైన మట్టిని తయారు చేశారు దాదాపు ఇందులో 100 మంది సాధకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి , సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్ , గౌరవాధ్యక్షులు కే. అంజయ్య, గంగాపురం శ్రీనివాస్ బసవరాజు కుమార్, పల్లె సురేష్ ,రాజమల్లయ్య , వేణు, భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రంగాచారి, సిద్దిపేట జిల్లా భారత స్వాభిమాన్ ట్రస్ట్ సభ్యులు రాములు ఎస్ ఎస్ వై వాసు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మద్దూర్/మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళా సంఘం సిఏ, జేబా తబస్సునీ గ్రామ రైతులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రైతుల పండించిన వరి ధాన్యం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులను ఆశ్రయించి ఎవరు మోసపోకూడదని అన్నారు. రైతులు కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యురాలు గ్రామ రైతులు ఎఫ్ఎం షౌకత్ హలీ, గ్రామ రైతులు అమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళలకు రంజాన్ సరుకుల పంపిణి




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : రంజాన్ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ గారి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి రంజాన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు . శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి నిరంతరంగా పేద వాళ్ళందరికీ ఈ సరుకులు పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. అలాగే అందరు సంతోషంగా పండుగ జరుపుకోవాలని వారందరికీ ముందుగా రంజాన్ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన చింత గోపాల్, మాజీ కో ఆప్షన్ మెంబెర్ అక్బర్, టౌన్ ప్రెసిడెంట్ కామిల్, కౌన్సిలర్లు మోబిన్,నసీర్, శ్రీశైలం, వీరేశం, విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు నరికేసిన వారికి 5వేల రూపాయల జరిమానా

## మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహిజొద్దిన్

తూప్రాన్, మేజర్ న్యూస్ : తుఫాన్ మున్సిపాలిటీ పరిధిలోని పర్యావరణాన్ని రక్షించాలి ప్రకృతిని ఆస్వాదించాలి తప్ప చాట్టాన్ని ఉల్లంఘించి ఎవరు చెట్లు నరికేసిన అట్టి వారిని గుర్తించి జరిమానా విధించించ నున్నట్లు తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహిజొద్దిన్ హెచ్చరించారు. శనివారం తూప్రాన్ మునిసిపల్ పరిదిలోనీ మెయిన్ రోడ్ పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రక్కన కేతారం అనే వ్యక్తి చెట్లను నరికి వేయడం జరిగింది. అట్టి వ్యక్తి చెట్లను నరికివేసి నందుకు వారికి 5000/- రూపాయలు ఫైన్ వేయడం జరిగిందనీ కమిషనర్ ఖాజా మోహిజొద్దిన్ తెలిపారు. ఇప్పటినుండి ఎవ్వరైనా చెట్లను నరికి వేసిన వారికి కూడా ఈదే పరిస్థితి కొనసాగుతుంది అని మునిసిపల్ సిబ్బంది మేనేజర్ రఘువరన్, టౌన్ ప్లానింగ్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య లు హెచ్చరించారు.




# తిరుపతయ్యకు పండిత పురస్కారం ప్రధానం



మద్దూర్/మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఆంజనేయస్వామి ఆలయ అర్చకులుగా పనిచేస్తున్న పానుగంటి తిరుపతయ్య కు ఆదివారం సిద్దిపేట జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవ పండిత పురస్కారాన్ని అందజేశారు. గతంలో తిరుపతయ్యకు స్వర్ణానంది అవార్డుతో పాటు జ్యోతిర్వాస్తు పురోహిత నిధి అనే బిరుదును పొందడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ ఉగాది మహోత్సవ పండిత పురస్కారాన్ని అందజేసిన విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వివరించారు. ఉగాది పురస్కారాన్ని అందుకున్న తిరుపతయ్య గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# పట్టణంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం

## - పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా ఎన్ గార్డెన్లో సదాశివపేట యందు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడమైనది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా పాటించే ఉపవాస దీక్షలను సోదరులందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని అందరు ప్రార్థించాలన్నారు. ఇఫ్తార్ విందులు సోదరాభావానికి ప్రత్యేకగా నిలుస్తాయని ఆయన అన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ సోదరాభవంతో మెలగాలని వారు కోరారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్ మైనార్టీ మతపెద్దలు అక్బర్ హుస్సేన్ అశ్వక్ హుస్సేన్ జలీల్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెవైఎం మండల పార్టీ అధ్యక్షునిగా లింగాల. సదానంద రెడ్డి



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మిరుదొడ్డి మండల బి జె వై ఏం పార్టీ అధ్యక్షునిగా లింగాల సదానంద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంధ్బంగా అయన ఆదివారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన బిజేపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.తన పై నమ్మకంతో ఎన్నుకున్నందుకు పార్టీకి అన్ని విధాలా కృషి చేస్తానని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాదవనేని రఘునందన్ రావును భారీ మెజార్టీ తో గెలిపించుకునీటామని దీమా వ్యక్తం చేశారు. మోడీ హయాంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు.దేశాన్ని కాపాడే సైనికుడిలా పని చేస్తానని అన్నారు.బి జె పి లో పని చేస్తున్న ప్రతి కార్యకర్త నిస్వార్థంగా దేశం బాగు కోసం పాటు పడుతారని తెలిపారు.దేశ సేవ చేయడం తమ వంతు బాధ్యతగా భావిస్తారని అన్నారు.